నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

బుధవారం 6 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 6, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు : 8
PAGES

# ముసురుకుంది

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వాన



నల్లగొండ జిల్లా కేంద్రంలో కురుస్తున్న చిరుజల్లులు

- మిగ్‌జాం తుఫాన్‌తో చల్లబడిన వాతావరణం
- నల్లగొండ, యాదాద్రి జిల్లాలకు ఎల్లో అలర్ట్.. సూర్యాపేటకు ఆరెంజ్ అలర్ట్
- పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం
- చల్లటి గాలులతో ఇంటికే పరిమితమైన జనం
- మరో రెండు రోజులు కొనసాగనున్న తుఫాన్
- అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచన
- యాసంగి పంటలకు ప్రయోజనకరంగా వర్షం

3లో..



రాజాపేటలో గొడుగులతో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్‌జాం తుఫాన్ కారణంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముసురు పట్టింది. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపిలేకుండా చిరుజల్లులు కురిశాయి. ఈదురు గాలులతో వాతావరణం చల్లబడింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలకు పడిపోయాయి. చల్లటి గాలులకు జనం ఇంటికే పరిమితమయ్యారు. దాంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. వాతావరణ శాఖ నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్, సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. మరో రెండు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేశారు. మంగళవారం అత్యధికంగా సంస్థాన్ నారాయణపురం మండలంలో 32 మిల్లీమీటర్లు, అత్యల్పంగా ఆలేరు మండలంలో 1.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

– భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 5

# పచ్చని పరిశ్రమల 'దండు'

## ఉపాధికి భరోసా.. పరిశ్రమలకు చేయూత

- కొలువుల కార్ఖానగా దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కు
- నాడు డంప్ యార్డ్ చేసేందుకు కాంగ్రెస్ యత్నం
- నేడు ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ
- 1857 ఎకరాల్లో పార్కు..150కి పైగా పరిశ్రమలు
- నిర్మాణ దశలో మరో 250 పరిశ్రమలు
- పెరిగిన భూముల రేట్లు.. తగ్గిన వలసలు

5లో..



దండు మల్కాపురంలోని గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కు వ్యూ

కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పరుగులు పెట్టించింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపించింది. కొత్త పరిశ్రమలను ఆకర్షించడంతోపాటు ఉన్న పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహకాలు అందించింది. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ఉపాధి అవకాశాలను పెద్దఎత్తున కల్పించడానికి పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసింది. ఇందులో భాగంగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసింది. సమైక్య పాలనలో కాంగ్రెస్ సర్కారు ఇక్కడ డంపింగ్ యార్డ్ చేయడానికి యత్నించింది. కానీ.. కేసీఆర్ సర్కారు 1,857 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయగా ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందింది. దేశ, విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వచ్చాయి. ఇప్పటి వరకు 150కి పైగా పరిశ్రమలు అందుబాటులోకి రాగా మరో 250 పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దాంతో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన వారికి భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ)

## కరాటే కుస్తీ

నల్లగొండలోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల కరాటే పోటీలు ప్రారంభమయ్యాయి. బుధవారం కూడా పోటీలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా తలపడుతున్న బాలలు.

– నల్లగొండ రూరల్, డిసెంబర్ 5

8లో..



# సైన్స్ ఫెయిర్‌కు సన్నద్ధం

- ఈ నెల మూడో వారంలో నిర్వహణకు విద్యా శాఖ ఏర్పాట్లు
- 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు అవకాశం
- విజ్ఞాన శాస్త్రం –సాంకేతిక అభివృద్ధిపై ప్రాజెక్టులు రూపొందించేలా చర్యలు
- ఈ నెల 20 వరకు ప్రాజెక్టుల నమోదుకు గడువు

4లో..

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యాలను పెంచేందుకు విద్యా శాఖ చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం ప్రతియేటా సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేస్తున్నది. ఈ నెల మూడో వారంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థుల కోసం సైన్స్ ప్రదర్శనను నిర్వహించనున్నది. సైన్స్, గణితం అంశాలతోపాటు సాంకేతిక అభివృద్ధిపై విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించింది. ఈ మేరకు డీఈఓలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి పంపించనున్నారు.

– రామగిరి, డిసెంబర్ 5



సైన్స్‌ఫెయిర్‌లో ఎగ్జిబిట్ ప్రదర్శిస్తున్న విద్యార్థినులు (ఫైల్)